213) కన్నడగౌళ

ప॥ నిన్ను నమ్మి విశ్వాసము నీపై నిలుపుకొని। వున్నవాడ నిక వేరే ఉపాయ మేమిటికి॥

చ॥ గతియై రక్షింతువో కాక రక్షింవోయని। మతిలోని సంశయము మఱి విడిచి।
యితరులచే ముందర నిక నెట్టాదునోయని। వెతతోడ దలచేటివెఱపెల్లా విడిచి॥

చ॥ తిరమైననీమహిమ తెలిసేవాడననే-। గరువము తోడివుద్యోగము విడిచి।
వెరవున నీరూపు వెదకి కానలేననే-। గరిమ నలపు నాస్తికత్వమును విడిచి।

చ॥ ధ్రువమైననాచేతను తోడుదెచ్చుకొనేననే। ఆవల నన్యులమీదియాస విడిచి।
వివరించలమేల్మంగవిభుడ శ్రీవేంకటేశ। తవిలితి నాపుణ్యమంతయు నీకు విడిచి॥